విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 168 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-



## తెలంగాణ సమాజమే
# మా కుటుంబం

- పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?
- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం
- హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ది
- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్

**హైదరాబాద్,**
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
-మిగతా 3 లో



## సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

- తెలంగాణ పల్లే తనం ఉట్టిపడేలా రూపకల్పన
- హైదరాబాద్ నగర శివార్లలలో సిద్ధమౌతోన్న విగ్రహం
- అత్యంత గోప్యంగా డిజైన్ తయారు


**హైదరాబాద్,**
తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది..పెద్ద అంబర్ పేట గండి చేరువు
-మిగతా 3 లో



## 'ప్రగతి'తో పరుగులు
### పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు

**న్యూఢిల్లీ,**
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని
-మిగతా 3 లో



## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

- పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ

**హైదరాబాద్,**
ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరపు న్యాయవాది వాదనలు
-మిగతా 3 లో



## 'ఛలో ఢిల్లీ'కి కదం తొక్కిన రైతులు

-నోయిడా వద్ద అడ్డుకున్న పోలీసులు
-ఢిల్లీ-నోయిడా రహదారిపై నిలిచిన రాకపోకలు

**న్యూఢిల్లీ,**
పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతులు నేడు 'ఛలో ఢిల్లీ' కార్యాచరణకు కదం తొక్కారు. అయితే, నోయిడాలోని దళిత్ ప్రేరణ్ స్థల్ వద్ద పంజాబ్ రైతులను
-మిగతా 3 లో

## అబద్దాలలో
# రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ



- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా..
- ఇప్పుడు ఒకలా రేవంత్
- రెండు నాల్కల ఆణిముత్యాల విడుదల
- రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టాడు
- మాజీ మంత్రి హరీశ్‌రావు


**హైదరాబాద్,**
పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు.
-మిగతా 3 లో



## సుప్రీంకోర్టులో అగ్నిప్రమాదం


**న్యూఢిల్లీ,**
దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబర్ 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం దట్టమైన పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన కోర్టు భద్రతా సిబ్బంది.. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్
-మిగతా 3 లో

## ఏ అంశంపైనైనా
# ప్రజలు చెప్పిందే ఫైనల్



-ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి
-ఫీడ్ బ్యాక్ ఆధారంగానే సేవలలో మార్పులు
-మెరుగైన సేవల కోసం నేరుగా అభిప్రాయ సేకరణ
-ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలి
-నాణ్యమైన సేవలకై ప్రజలు ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలి
-ప్రజలను కోరిన ఏపీ సీఎం చంద్రబాబు
-ప్రజాభిప్రాయ సేకరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయం

**అమరావతి,**
చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త నిర్ణయాన్ని తీసుకుంది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నది ఆ నిర్ణయం. ఆ ఫీడ్ బ్యాక్ ఆధారంగానే సేవలలో మార్పులు, కొనసాగించాలని ముఖ్యమంత్రి తాజా
-మిగతా 3 లో



## రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

- ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం
- నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు

**న్యూఢిల్లీ,**
పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ విపక్షాల ఆందోళనలతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. పలు అంశాలపై చర్చ జరపాలన్న విషయంపై కేంద్రం,
-మిగతా 3 లో


## కేసీఆర్ ఒక మొక్క కాదు.. వేగుచుక్క : కవిత



హైదరాబాద్,
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి%ా% ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.

## ఇండియా కూటమి ఎంపీల కీలక సమావేశం

తృణమూల్ దుమ్మా



న్యూఢిల్లీ,
పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అదానీ అంశం, యూపీలోని సంభల్ హింసాకాండ ఘటనలు కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుపడుతుండటంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. అయితే, ఈ కీ మీటింగ్‌ను కూటమిలో భాగంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ దాటవేసింది. సోమవారం పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో ఎంపీలంతా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఉభయసభల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎదుర్కొనే వ్యూహంపై తీవ్రంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే, ఈ కీ మీటింగ్‌కు తృణమూల్ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిధుల కొరత, మణిపూర్ అంశం సహా ఆరు కీలక అంశాలను మాత్రమే పార్లమెంట్‌లో లేవనెత్తాలనుకుంటున్నట్లు ఆ పార్టీ (తృణమూల్) వర్గాలు తెలిపాయి. కానీ కాంగ్రెస్ మాత్రం అదానీ వ్యవహారంపై మాత్రమే ఒత్తిడి చేయాలనుకుంటోందని.. దీంతో నేడు ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశానికి హాజరుకావడం లేదని ఆ పార్టీ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. తమ ప్రధాన అంశాలు ఎజెండాలో లేనప్పుడు సమావేశానికి హాజరు కాబోమని తృణమూల్ నేతలు స్పష్టంగా తెలి పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

## జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం




హైదరాబాద్, జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

# 2047 నాటికి విక్షిత్ భారత్ లక్ష్యం


-ఉద్యోగుల శిక్షణకు స్వదేశీ ఫ్రేమ్‌వర్క్
-వికాస్, గర్వ, కర్తవ్య, ఐక్యత అనే నాలుగు సందేశాలతో రూపకల్పన
-హెచ్‌ఆర్ సభ్యుడు ఆర్ బాలసుబ్రహ్మణ్యం వెల్లడి



న్యూఢిల్లీ,
స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి భారతదేశంలో నైపుణ్యాభివృద్ధికి స్వదేశీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించింది కేంద్ర ప్రభుత్వం. 2047 నాటికి విక్షిత్ భారత్ అనే మోదీ గారి లక్ష్యానికి అనుగుణంగా ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించారు. ఆధునిక బ్యూరోక్రసీకి శిక్షణ ఇవ్వడానికి 2021లో ప్రధాని మోదీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ద్వారా దీనిని డెవలప్ చేశారు. కర్మయోగి కాంపిటెన్సీ ఫ్రేమ్ వర్క్ పేరుతో రూపొందించిన ఈ కోర్సు.. ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌తో సహా ప్రభుత్వ శిక్షణా అకాడమీలలో కోర్సులు, వర్క్‌షాప్‌లకు పునాదిగా ఉపయోగిస్తున్నారు. ఈ ఫ్రేమ్‌వర్క్‌లో అంశాలను భగవద్గీతలోని అంశాల ఆధారంగా పేర్కొన్నారు. సహకారం, స్వాధ్యాయ, రాజ్య కర్మ, స్వధర్మం అనే నాలుగు ప్రధాన ధర్మాలను పెంపొందించడానికి ఈ ఫ్రేమ్ వర్క్‌లో అంశాలను ప్రస్తావించారు. 3.2 మిలియన్ల మంది పౌర సేవలకు శిక్షణిచ్చేందుకు ఈ మొట్టమొదటి మేడ్ ఇన్ ఇండియా మాడ్యుల్‌ను రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుకు శిక్షణ ఇచ్చేందుకు ఈ మాడ్యుల్‌ను రూపొందించారు. ఈ విషయమై కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌లోని హెచ్‌ఆర్ సభ్యుడు ఆర్ బాలసుబ్రహ్మణ్యం పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బ్యూరోక్రసి శిక్షణా ఫ్రేమ్‌వర్క్ విషయంలో ఇప్పటి వరకు పశ్చిమ దేశాలను అనుకరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు స్వంత ఫ్రేమ్ వర్క్‌ను ఉపయోగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఫ్రేమ్ వర్క్ భారతీయ నాలెడ్జ్ సిస్టమ్, భగవద్గీత సూత్రాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ ఫ్రేమ్ వర్క్‌ను డెవలప్ చేయడానికి 18 నెలలకు పైగా సమయం తీసుకున్నామని బాలసుబ్రమణ్యం తెలిపారు. ఈ ఫ్రేమ్ వర్క్ దాదాపు 60 మంత్రిత్వ శాఖలు, 93 విభాగాలతో పాటు వాటి కింద 2,600 పైగా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల అవసరాలను తీర్చాలని భావిస్తోంది. కమిషన్ ప్రతి ఉద్యోగి వారి సంబంధిత పని విభాగాలలోని పాత్రలను మ్యాప్ చేసిందని, ఆశించిన ఫలితాలను సాధించడానికి అవసరమైన నిర్దిష్ట సామర్థ్యాలను గుర్తించిందని డాక్టర్ ఆర్ బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఫ్రేమ్‌వర్క్‌లోని అంశాలపై కమిషన్ ఎలా నిర్ణయం తీసుకుందనే దానిపై బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. 'భారతదేశ భవిష్యత్తును నిర్దేశించడానికి ప్రధాని మోదీ చెప్పిన విషయాలను పరిగణలోకి తీసుకున్నాము. ప్రధాని మోదీ చెప్పిన వికాస్, గర్వ, కర్తవ్య, ఐక్యత అనే నాలుగు సందేశాలను గుర్తించాము. ఈ నాలుగు తీర్మానాలను సాధించడానికి, ప్రభుత్వ అధికారులు నాలుగు పునాది విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని మా పరిశోధనలో తేలింది. వీటికి అనుగుణంగా ఫ్రేమ్ వర్క్‌ను డిజైన్ చేశామని' చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే ఫ్రేమ్‌వర్క్ అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు భౌతికంగా శిక్షణను అందించడానికి వార్షిక జాతీయ అభ్యాస వారోత్సవాన్ని నిర్వహించాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవల ఢిల్లీలో ఈవారం మొదటి ఎడిషన్ ముగిసింది. ఇందులో కేంద్ర, రాష్ట్రాలల నుంచి 4.8 మిలియన్ల మంది పౌర సేవకులను ఆకర్షించింది. 43 శాతం మంది కనీసం నాలుగు కోర్సులను పూర్తి చేసారు.

# కాళేశ్వరం విచారణ పూర్తికి మరో మూడు నెలలు

-జనవరిలో కేసీఆర్‌కు పిలుపు
- ఫిబ్రవరిలో నివేదిక సమర్పణ
- కమిషన్ సన్నాహాలు ?



-హైదరాబాద్
కాళేశ్వరం న్యాయ విచారణను మరింత వేగంగా చేపట్టాలని కమిషన్ భావిస్తున్నది. త్వరితగతిన విచారణను కొలిక్కి తెచ్చి ఫిబ్రవరిలో సర్కారుకు నివేదిక అందజేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఈనేపథ్యంలో ఇప్పటివరకు జరిగిన విచారణ క్రమాన్ని సమీక్షించుకుంటూనే, వచ్చే మూడు నెలల కాలంలో చేపట్టాల్సిన కార్యకలాపాలపై ప్రణాళిక రూపొందించుకున్నట్టు సమాచారం. మళ్లీ ఈనెల రెండోవారంలో విచారణ చేపట్టనున్నారు మారో మారు ఈఎన్సీలు సి మురళీధర్, హరిరామ్, నల్లా వెంకటేశ్వర్లును విచారించిన అనంతరం ఐఏఎస్‌లకు కబురు పెడతారని తెలిసింది. ఇప్పటివరకు అధికారులు, ఇంజినీర్లను విచారించినా కమిషన్ మరో కీలకఘట్టంలోకి అడుగుపెట్టనుంది. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులను విచారణకు పిలవనుంది. ఈ క్రమంలో తొలుత కాళేశ్వరానికి అన్నీ తానై వ్యవహరించిన మాజీ సీఎం కేసీఆర్‌ను వచ్చే జనవరిలో విచారణకు పిలవాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఆయనతోపాటు అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావుకు నోటీసులు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అనంతరం ఫిబ్రవరిలో ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. విచారణ అనంతరం నివేదకను సమగ్రంగా ఉండేలా చూసుకోవడం, తప్పుచేసిన వారిపై కచ్చితమైన చర్యలకు సిఫారసు చేయాలనే భావనలో కమిషన్ ఉన్నట్టు తెలిసింది. ఈమేరకు కమిషన్ కార్యాచరణ ఫిబ్రవరి వరకు ప్లాన్‌చేసినట్టు సమాచారం. వీసీ ద్వారా ఎస్ఈ విచారణ సోమవారం సైతం విచారణ జరిగింది. అమెరికాలో ఉన్న ఒక ఎస్‌ఈని వీడియోకాన్ఫరెన్స్‌లో ద్వారా కమిషన్ చైర్మెన్ పీసీ ఘోష్ విచారించారు. ఈసందర్భంగా ప్రాజెక్టుకు అనేక ప్రశ్నలు వేశారు. అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ప్రాజెక్టు ప్రణాళిక, డిజైన్, డ్రాయింగులు, స్థలం మార్పు, నిధుల అంచనా, ఖర్చు, ఆయకట్టు తదితర అంశాలపై విచారణ జరిగింది.

# డ్యూటీకి వెళ్తూ.. అనంతలోకాలకు..

రోడ్డు ప్రమాదంలో ఐపీఎస్ అధికారి మృతి





న్యూఢిల్లీ,
శిక్షణ పూర్తి చేసుకొని డ్యూటీలో చేరేందుకు వెళ్తున్న ఓ ఐపీఎస్ ఆఫీసర్‌ని మృత్యువు వెంటాడింది. రోడ్డు ప్రమాదంలో సదరు ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయాడు. విధుల్లో చేరాల్సిన అతను విగతజీవిగా మార్చురీలో చేరాడు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన హర్ష వర్ధన్ (26) సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఎంచుకున్నారు. కర్ణాటక కేడర్‌లో ఐపీఎస్‌కు ఎన్నికైన అతను.. మైసూరులోని కర్ణాటక పోలీస్ అకాడమీలో తన నాలుగు వారాల శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో హసన్ జిల్లాలో ప్రొబేషనరీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా అతనికి తొలి పోస్టింగ్ వచ్చింది. సోమవారం డ్యూటీలో రిపోర్ట్ చేయాల్సి ఉంది. దీంతో అతను ఆదివారం రాత్రి అక్కడికి పయనమయ్యారు. ఇంతలో మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో వెంటాడింది. సోమవారం తెల్లవారుజామున ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కారు టైరు ఒక్కసారిగా పేలింది. అనంతరం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంటిని, ఆపక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో హర్ష వర్ధన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రమాద తీవ్రత కారణంగా అతను చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# తెలంగాణ సమాజమే మా కుటుంబం

(మొదటి తరువాయి)

మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే.

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

(మొదటి తరువాయి)

వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్రెస్? నోట్?లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది.

# అబద్ధాలలో రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

(మొదటి తరువాయి)

రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్ఆర్ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు, పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్ఆర్ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హాయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

(మొదటి తరువాయి)

తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల



నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్ట్‌లను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది. '2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.

## సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

(మొదటి తరువాయి)

దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడీ అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం%ౌ%ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చెప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు. ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. డిసెంబర్ 9వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి..డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.ం

## 'ఛలో ఢిల్లీ'కి కదం తొక్కిన రైతులు

(మొదటి తరువాయి)

పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి వందలాది రైతులు ముందుకు రాకుండా పోలీసులు నిలువరించారు. అయినప్పటికీ బారికేడ్లు తొలగించి ఢిల్లీ వైపు దూసుకెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. రైతుల ఛలో ఢిల్లీ నేపథ్యంలో మూడంచెల భద్రత చర్యలు అమలు చేసిన పోలీసులు... రైతులు ముందుకు సాగకుండా ఆపేశారు. పోలీసులు భారీగా వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ షెల్స్ సిద్ధంగా ఉంచారు. అదనపు బలగాలను మోహరించి, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళన కారణంగా ఢిల్లీ-నోయిడా రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.

## సుప్రీంకోర్టులో అగ్నిప్రమాదం

(మొదటి తరువాయి)

కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనతో 11వ నంబర్ గదిలో జరగాల్సిన బెంచ్ విచారణలను తాత్కాలికంగా రద్దు చేశారు.

## రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

(మొదటి తరువాయి)

విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యంగా రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో లోక్‌సభలో, 16, 17వ తేదీల్లో రాజ్యసభలో చర్చించేందుకు తేదీలు ఖరారు చేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయసభలు సజావుగా సాగేలా విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్‌లో అదానీ వ్యవహారం, మణిపుర్ పరిస్థితి, సంభాల్ ఘటన వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. . ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు.

## ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్

(మొదటి తరువాయి)

ఆదేశాలిచ్చారు.. మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టాలని సూచించారు. అందుకు ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని సూచించారట. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ కావాలని, నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని కూడా ప్రజలను కోరుతున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ ఐవీఆర్ఎస్ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్దిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా..? దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి ఇకపై నిరంతరం అభిప్రాయాలు తీసుకోనున్నారు. పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనుందట చంద్రబాబు ప్రభుత్వం. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు.

## సంపాదకీయం

# హరిశ్చంద్రుడి కథాకమామిషు

పురాణాల ప్రకారం హరిశ్చంద్రుడు షట్చక్రవర్తులలో మొదటివాడు. ఈ చక్రవర్తి అస్తిత్వం లోని నిజానిజాలు ఏమైనా అన్ని భారతీయ భాషల్లోనూ హరిశ్చంద్రుని గురించి అనేక కావ్యాలు వచ్చాయి. తెలుగుకు సంబంధించినంత వరకు 15వ శతాబ్దిలో గౌరన రాసిన 'హరిశ్చంద్రోపాఖ్యానము' మొదటిది కాగా, 17వ శతాబ్దిలో రామరాజు భూషణుడు రాసిన 'హరిశ్చంద్ర నలోపాఖ్యానం' అనే కావ్యం రెండవది. ఆధునిక కాలంలో కందుకూరి వీరేశలింగం రాసిన నాటకం 1899లో వచ్చింది. ఒక నాటక కంపెనీ వాళ్లు శంకర కవి రాసిన హరిశ్చంద్రోపాఖ్యానాన్ని నాటకీకరించమని కోరగా కందుకూరి రెండు వారాల్లో నాలుగు అంకాలు పూర్తి చేశారు. కానీ ఎందు చేతనో నాటక కంపెనీవాళ్లు ఆ నాటకాన్ని ప్రదర్శించలేదు. అసమగ్రంగా ఉన్న నాటకాన్ని కాకినాడ లోని మరో నాటక కంపెనీ వారి కోరిక మేరకు వీరేశలింగం పూర్తిచేయగా ఆ ఐదు అంకాల ఆ నాటకాన్ని ప్రదర్శించారు. బలిజేపల్లి లక్ష్మీకాంతం నాటకం వచ్చే వరకు కందుకూరి రాసిన నాటకమే తెలుగు ప్రాంతాల్లో ప్రదర్శింపబడేది. ఆంధ్ర వ్మాయ చరిత్ర ప్రకారం తెలుగులో వచ్చిన హరిశ్చంద్ర నాటకాలు 26గా గతంలో రికార్డు కాగా, ఈ విషయంలో పరిశోధన చేసిన డా. జ్యోతుల కృష్ణబాబు 50 నాటకాల్ని సేకరించాడు. హరిశ్చంద్ర నాటకంపై ఇంకా వాసా ప్రభావతి, పి.యస్.ఆర్. అప్పా రావు కూడా పరిశోధన చేశారు. హరిశ్చంద్రుని కథ దాన్ని కల్పించిన నాటి జాతి హృద యానికి ప్రతిబింబం" అని గురజాడ అన్నారు. ఇది కేవలం కల్పిత కథగా గురజాడ భావించారని దీని అర్థం. అలాగే నార్ల వెంకటేశ్వరరావు కూడా 'నరకంలో హరిశ్చంద్రుడు' అనే తన 26 పేజీల నాటకానికి 36 పేజీల పీఠిక రాసి దీన్ని కల్పితగాథగా సశాస్త్రీయంగా నిరూపించే ప్రయత్నం చేశారు. ఐతరేయ బ్రాహ్మణం, రామాయణం, భారతం, భాగవతం, మార్కండేయ పురాణం, వాయుపురాణం, పద్మపురాణం, శివ పురాణం, దేవీ భాగవతం తదితర పురాణాల్లో హరిశ్చంద్రుని ప్రసక్తి వస్తుంది. ఈ పురాణాల ప్రకారం సత్యహరిశ్చంద్రుడు, అసత్య హరిశ్చంద్రుడు, రాజర్షి హరిశ్చంద్రుడు ముగ్గురు వేర్వేరు హరిశ్చంద్రులు కన్పిస్తారు. ఐతరేయ బ్రాహ్మణంలో ప్రస్తావనకు వచ్చిన హరిశ్చంద్రుడు సత్యవంతుడు కాదు. ఇతనికి వందమంది భార్యలున్నా సంతానం లేదు. నారదుని సలహాపై వరుణ దేవుణ్ణి ప్రార్థించి "నాకొక పుత్రుణ్ణి ప్రసాదిస్తే వాడిని యజ్ఞపశువుగా నీకు సమర్పిస్తానని" సంతానాన్ని పొందు తాడు. కాని వాగ్దానాన్ని నెరవేర్చకుండా వాయిదాలు వేస్తుండటంతో వరుణుడు కోపగించి ఇతనికి 'జలోదర' వ్యాధిని సంక్రమింప చేస్తాడు. చివరకు హరిశ్చంద్రుడి కొడుకు రోహితుడు ఒక బ్రాహ్మణ కుమారుణ్ణి నూరు ఆవులిచ్చి కొనుక్కొని తనకు బదులుగా అతణ్ణి బలి ఇవ్వటానికి పూనుకోగా దేవతలు ప్రత్యక్షమై ఆ బాలుణ్ణి రక్షించి హరిశ్చంద్రుడికి వ్యాధి నుంచి విముక్తి కలిగిస్తారు. హరిశ్చంద్రుని భార్య, కుమారుడి పేర్లలోనూ వివిధ పురాణాల్లో వ్యత్యాసాలున్నాయి. 'శివపురాణం' హరిశ్చంద్రుని భార్య సత్యవతి అని పేర్కొనగా, 'మార్కండేయ పురాణం' బ్య అని, గౌరన కావ్యం చంద్రమతి అని పేర్కొన్నాయి. మహాభారతంలో 'ఔసీనరి' అని చెప్పబడింది. వంద మంది భార్యల్లో ఒక్కరి పేరు కూడా ఐతరేయ బ్రాహ్మణం చెప్పలేదు. తెలుగులో యక్షగానాలుగా, హరికథలుగా, వచన కావ్యాలుగా కూడా హరిశ్చంద్రుడి కథలు వచ్చాయి. విశ్వనాథ సత్యనారాయణ కూడా 'కావ్య %-% వేద హరి శ్చంద్ర నాటకములు' అని ఒక పుస్తకం వెలువరించారు. ఎన్ని నాటకాలున్నా తెలుగునాట బలిజేపల్లి లక్ష్మీకాంతం నాటకమే ప్రాచుర్యంలో ఉన్నది. అందులోని పద్యాలు ప్రజల నాలికలపై నాట్యమాడాయి. హరిశ్చంద్ర పాత్రధారులుగా బందా కనకలింగేశ్వరరావు, పూవుల సూర్యనారాయణ, చీమకుర్తి నాగేశ్వరరావు లాంటివారు విస్తృతంగా నటించినా అబ్బూరి వరప్రసాద్ అనే నటుడు హరిశ్చంద్రుని పాత్ర లోకి వచ్చిన 50వ దశకంలో బలిజేపల్లి వారి పద్యాలతో పాటు గుర్రం జాషువా స్మశాన వాటిక కావ్యం లోని 6 పద్యాల్ని కాటిసీనులో జొప్పించి పాడటం ప్రారంభించాడు. ఆ తర్వాత బండారు రామారావు అనే నటుడు వాటికి అద్భుతమైన బాణీలు సమకూర్చుకుని తెలుగు నాటక రంగంలో హరిశ్చంద్ర నాటకానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చాడు. "ఇచ్చోటనే సత్కవీంద్రుల కమ్మని కలము..."బీ "ఆకాశంబున కారుమబ్బులు ఆవరించె"బీ "ముదురు తమస్సులో మునిగిపోయిన..."బీ "ఇచట అస్పృశ్యత సంచరిం చుటకు తావే లేదు"బీ "ఎన్నో యేళ్లు గతించిపోయినవి గాని ఈ స్మశాన స్థలిన్"బీ "మొన్న మొన్ననే దేహంబోర్చి" %-%ఈ ఆరు జాషువా పద్యాలతో బలిజేపల్లివారి హరిశ్చంద్ర నాటకం మరింత సంపద్వంతమైంది. తన అనుమతి లేకుండా తన కావ్యంలోని పద్యాలు వాడుకుంటున్నాడని కొంత ఆగ్రహం చెందిన జాషువా వినుకొండలో జరిగిన నాటక ప్రదర్శనకు ప్రేక్షకునిగా వెళ్లి బండారు రామారావు పాడిన పద్యాలు విని పరమానందం చెంది వేదికపైకి వెళ్లి "నా పద్యాలకు సార్థకత కల్పించావు. వాటిని నీ ఇష్టం వచ్చినట్లు వాడుకో" అని చెప్పాడట. బండారు రామారావు తర్వాతి కాలంలో హరిశ్చంద్ర పాత్ర ధారిగా వచ్చిన డి.వి. సుబ్బారావు ఈ పద్యాల బాణీని మరింత మెరుగు పరచటమేగాక ఆనాటికి ఉచ్ఛస్థితిలో ఉన్న తిరుపతి వెంకటకవుల పాండవోద్యోగ విజయాన్ని సైతం వెనక్కునెట్టి హరిశ్చంద్ర నాటకాన్ని ప్రథమ స్థానం లోకి తెచ్చాడు. డి.వి. సుబ్బారావు తర్వాత అతని మనుమడు జూనియర్ డి.వి. సుబ్బారావు కూడా ప్రస్తుతం ఆ పాత్రలో రాణిస్తున్నాడు. ఇంకా మారంరెడ్డి సుబ్బారెడ్డి, బండారు రవి కుమార్, సైదులు, చల్లా వెంకటేశ్వర్లు తదితర నటులు హరి శ్చంద్ర పాత్రలు ధరిస్తున్నారు. హరిశ్చంద్ర పాత్రధారి శ్రీకాకుళానికి చెందిన మంగాదేవిని ప్రత్యేకంగా పేర్కొ నాలి. స్త్రీ పాత్రల్ని పురుషులు ధరించటం చాలాసార్లు జరిగినా ఒక స్త్రీ హరిశ్చంద్ర పాత్ర ధరించటంతోపాటు ఖ్యాతినొందిన పురుష పాత్రధారుల కన్నా మిన్నగా పేరుపొందుతున్నది.

# బీజేపీ నుంచి షిండే, అజిత్ ల ఎగ్జిట్ ఎన్నడు?



మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాలు 288. కనీస మెజారిటీ 145. ప్రస్తుతం బీజేపీకి సొంతంగా 132 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. శివసేన (షిండే) పార్టీ తరఫున గెలిచన వారి సంఖ్య 57. ఎన్సీపీ (అజిత్) పార్టీ తరఫున 41 మంది గెలిచారు. ప్రస్తుతం బీజేపీ ఫార్ములా ప్రకారం.. సీఎం సీటు బీజేపీ నేతకు, షిండే, అజిత్ లకు డిప్యూటీ సీఎం పదవులు అని అంటున్నారు. మొన్నటి వరకూ షిండేకు డిప్యూటీగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవటం దాదాపు ఖాయమైంది. గతంలో తను సీఎంగా వ్యవహరించినప్పటికీ ఫడ్నవీస్ అవసరార్థం ఆ తర్వాత షిండేకు డిప్యూటీగా చేశాడు కాబట్టి, ఇప్పుడు షిండే ఆయనకు డిప్యూటీగా చేయడంలో పెద్ద ఘోరం ఏమీ లేదనేది బీజేపీ థియరీ. ఇక రెండవ డిప్యూటీ సీఎం పాత్రను అజిత్ పవార్ మరోసారి పోషిస్తాడు. అజిత్‌కు ఈ సర్దుమాటు సరే.. కానీ షిండే లోనే అసంతృప్తి ఉంది. మోడీ, షాలు ఏది చెబితే అది అని అంటున్నారాయన. కానీ శివసేనను చీల్చుకొచ్చినప్పుడు తనను సీఎంగా చేశారు కాబట్టి, ఇప్పుడు కూడా తననే సీఎంగా చేయాలనే డిమాండ్ ఆయన వైపు నుంచి వినిపించింది. ఇలాంటి డిమాండ్ చేసినందుకే కదా.. ఉద్ధవ్ ఠాక్రేని బీజేపీ దెబ్బతీసిన విషయం షిండేకు తెలియనిది కాదు! రాజీ పడటం మినహా షిండేకు మరో మార్గం లేదు. ఆయన ఆ మాత్రం లౌక్యం తెలియనివాడూ కాదు. అయితే సీఎం హోదాలో ఉన్నప్పుడే షిండే పలు సార్లు అలిగాడు. తనను సీఎంగా కూర్చోబెట్టి మొత్తం బీజేపీ వాళ్లు ఆడుకుంటున్నారనే ఆక్రోశం ఆయనలో గతంలోనూ ధ్వనించింది. ఒక దశలో ఆయన అలిగి వెళ్లిపోయారనే ప్రచారమూ జరిగింది. సీఎంగా తను ఉండగా.. కేబినెట్ గురించి అయినా, మరో విషయంలో అయినా డిప్యూటీ సీఎం ఢిల్లీకి వెళ్లి చర్చించి రావడం గురించి షిండే నొచ్చుకున్నారు! అయితే అప్పుడు అలా నొచ్చుకున్నా పెద్ద మార్పేం కనిపించలేదు. గత్యంతరం లేక బీజేపీతోనే షిండే ఎన్నికలకు వెళ్లారు. మరి ఇప్పుడు ఆయన కొత్తగా
చేయగలిగింది ఏమీ లేదనే చెప్పాలి. ఐతే, షిండే డిప్యూటీ సీఎం తీసుకోకపోవడమే మంచిదని. కావాలంటే కేంద్ర మంత్రి పదవి, లేదా ఈ కూటమి కన్వీనర్ వంటి పదవి తీసుకుంటే మంచిదని అనేది ఆయన సన్నిహితుల సలహా. అయితే ఏ హోదాలో ఉన్నా, షిండే కు పెద్దగా ప్రాధాన్యత ఉండదనేది మాత్రం నిజం. బీజేపీ తన అవసరార్థమే షిండేకు సీఎం సీటు ఇచ్చింది. అయినా ఇప్పుడు ప్రతీకారం అయితే గట్టిగానే ఉండొచ్చు. బీజేపీ కోరిక మేరకే షిండే శివసేనను చీల్చు కొచ్చారు. బీజేపీతోనే కలిసి సాగుతున్నారు. అయినా షిండేకు చుక్కలు కనిపించడం ఖాయం. పైగా ఇలాంటివి బీజేపీకీ అలావాటైనవే. కాబట్టి తన వద్ద 57 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని షిండే మురిసిపోవాల్సిందేమీ లేదు! వారిలోంచి మరో షిండేను పుట్టించాల్సిన అవసరం కూడా ఇప్పుడు బీజేపీ లేదు. గంప గుత్తగా శివసేనను బీజేపీ లో విలీనం చేసేసుకున్నా అరిచి గగ్గోలు పెట్టే నాథుడు లేడు! బీజేపీ అనుకుంటే.. ఈ విలీనం రోజుల వ్యవధిలో పూర్తవుతుంది. షిండే ఒక్కడూ అప్పుడు గగ్గోలు పెట్టినా పట్టించుకునే వారు ఉండరు. అప్పుడు ఉద్ధవ్ కు నువ్వు నామాలు పెడితే, ఇప్పుడు నీకు బీజేపీ నామాలు పెట్టిందనే మాటే సర్వత్రా వినిపిస్తుంది.

ఇక అజిత్ పవార్ సంగతి సరే సరి. ఆయనకు పెద్దగా ఆశలు లేవు. కేసులు, ఇబ్బందులు లేకపోతే చాలు. మంత్రి పదవి, డిప్యూటీ సీఎం.. హోదాల గురించి పట్టించుకునే పరిస్థితి ఉండదు గతంలో తాము తీవ్ర అవినీతి పరుడుగా చెప్పిన అజిత్ కు బీజేపీ ఎప్పుడో మంచివాడనే సర్టిఫికేట్ ఇచ్చింది. కాబట్టి.. బీజేపీ ప్రాపంకంలో అజిత్ బ్యాలెన్స్ రాజకీయ జీవితం కొనసాగవచ్చు! అది ఆయన అదృష్టం. కానీ, అజిత్ ను బీజేపీ వదిలించుకోవాలనే డిమాండ్ కమలం పార్టీలోని ఒక వర్గం నుంచి వినిపిస్తూ ఉంది. అవసరానికి తీసుకున్నారు సరే, ఇప్పుడు అతడి అవసరం లేదని, ఇక శంకరగిరి మాన్యాలు పట్టించాలని ఈ వర్గం వాదిస్తూ ఉంది. కాబట్టి.. అజిత్ వీలైనంతా సాగిలా పడటమే మిగలవచ్చు! ఏదేమైనా, మహారాష్ట్ర రాజకీయాల్లో షిండే, అజిత్ పేర్లు ఇక వీలైనంత తక్కువగా, వీలైనంత చిన్నగా వినిపిస్తాయి. వచ్చే ఎన్నికల నాటికి వీరిని రాజకీయ చిత్రం నుంచి వీరి ప్రాధాన్యత తగ్గుతుంది. అసలు వీరొకరు ఉన్నారనే విషయాన్ని ప్రజలు, పరిశీలకులు కూడా పట్టించుకోని పరిస్థితి రావచ్చు.

# రేవంత్ రెడ్డి ఏడాది పాలన!



తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఏడాది పదవీకాలాన్ని పూర్తిచేసుకుంటున్నారు. అనేక ప్రచారాలు, ఒత్తిళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక ఏడాది పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలను పూర్తిచేయడమనేది పెద్ద విషయమే. అయితే ఈ ఏడాదిలో ఆయన ఏం సాధించారో చూడటం కూడా అవసరమే. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లా రేవంత్ రెడ్డి జీన్స్ లో కాంగ్రెస్ రక్తమున్న నాయకుడు కూడా కాదు. భారతీయ జనతా పార్టీ మూలాలతో, తెలుగుదేశం పార్టీ శిక్షణలో రాటుదేలి ఎదిగిన నాయకుడు! అలాంటి రేవంత్ రెడ్డి కొన్ని తరాలుగా కాంగ్రెసు పార్టీనే నమ్ముకుని ఉన్న నాయకులందరినీ బైపాస్ చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారంటే.. అది కేవలం ఆయన కష్టార్జితం. శ్రమ ఫలం.

రేవంత్ రెడ్డి దూకుడు, కష్టనష్టాలకు వెరవని తత్వం ఇవన్నీ కలిపి ఆయనను రేసులో ముందంజలో ఉంచి ముఖ్యమంత్రి అయ్యేలా చేశాయి. సీఎం పదవికి తాను ఎంపిక కావడానికి దారి తీసిన కారణాలు, పార్టీ అధిష్ఠానాన్ని ఇంప్రెస్ చేసిన అర్హతలు ఏవైనా కావొచ్చు గాక.. ఎన్నయినా ఉండవచ్చు గాక.. పదవిలో కలకాలం కొనసాగడానికి అవి చాలవు అనే సంగతి రేవంత్ కు చాలా బాగా తెలుసు. అందుకే సీఎం అయ్యేదాకా ఒక తీరు .. అయిన తర్వాత మరో తీరు అన్నట్టుగా ఆయన తన పనితీరును నిర్దేశిరచుకున్నారు. ఆరు గ్యారంటీలు' అనే జనాకర్షక హామీలతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి.. పగ్గాలు చేపట్టిన వెంటనే రెండింటిని నెరవేర్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. ఆరోగ్య శ్రీ బీమా లిమిట్ ను పది లక్షల రూపాయలకు పెంచారు. సర్వత్రా జనామోదం పొందిన నిర్ణయాలు అవి. ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు, దూకుడు విషయంలో సహచరులు నోరెత్తలేక మౌనంగా ఉండి పోయే పరిస్థితిని సృష్టించాలని రేవంత్ రెడ్డి ముందుగానే ఒక స్థిరాభిప్రాయానికి వచ్చినట్లుగా కనిపిస్తోంది. ఆయన పనితీరు దానికి తగ్గట్టుగానే ఉంది.దానికి తగ్గట్లుగానే ఆయన పని చేసుకుంటూ పోతున్నారు. పార్టీలో సీనియర్ సహచరులలో అసంతృప్తి రాకుండా తనకు చేతనైన చర్యలు తీసుకుంటున్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఎన్నికల ఫలితాల సమయంలోనే డిప్యూటీ ముఖ్యమంత్రిగా కూర్చుండబెట్టారు. అప్పటి వరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నివాసం గా ఉన్న భవంతిని, తన జమానాలో డిప్యూటీ అయిన భట్టికి కేటాయించారు. అంతేకాదు, అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో ముఖ్యమంత్రితో సమానంగా భట్టివిక్రమార్కకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. చివరికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే ఫోటోల విషయంలో కూడా ముఖ్యమంత్రితో సమానంగా భక్తి విక్రమార్క ఫోటోలు కూడా పెట్టిస్తూ ఆయనను సంతృప్తి పరిచారు. పరిపాలన పరంగా తన ముద్ర చూపించుకోవడం లక్ష్యంగా, తాను మాత్రమే చేయగలిగిన శైలి పనులు ఇవి అనిపించేంత దూకుడుగా ఆయన నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించారు. తెలంగాణ చరిత్రలోనే హైడ్రా కూల్చివేతలు ప్రత్యేక అధ్యాయం! నీటి వనరులను, సరస్సులు, కాలువలను కాపాడడానికి చాలా మొండి ధైర్యంతో హైడ్రా ఆలోచనకు రేవంత్ రూపకల్పన చేశారని చెప్పాలి. అన్ని రకాలుగానూ.. ఇంతటి వైభవోపేతమైన భాగ్యనగరం.. వర్షాకాలంలో దుర్భర జీవితానికి ఆలవాలం అవుతున్నదంటే.. నీటివనరులు శాశ్వత దురాక్రమణలకు గురై ఉండడమే అనే కఠోరసత్యాన్ని సీరియస్ గా పట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నీటి వనరుల ఆక్రమణల విషయంలో ఎంతటి వారి ఆస్తులైనా సరే, ఎంత విలువైన నిర్మాణాలు అయినా సరే.. వెనక్కు తగ్గేది లేదని.. సమూలంగా నేలమట్టం చేసేయడమే అని ఆయన పలు సందర్భాల్లో నిరూపించుకుని ముందుకు సాగారు. అలాగని, రేవంత్ రెడ్డి పరిపాలనలో లోపాలు లేవని చెప్పలేం. సకాలంలో రైతుబంధు నిధులు ఇవ్వకపోగా రుణమాఫీ చేస్తానని ప్రకటించిన హామీ ఇవాళ్టి దాకా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. హైడ్రా కూల్చివేతల విషయంలో చిన్న చిన్న అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. మూసీ నది ప్రక్షాళన విషయంలో పేదల ఇళ్లు కూల్చి వేయడం అనేది పెద్ద రాద్ధాంతంగా మారిపోయింది. మూసీ నదిని ప్రక్షాళన చేయడం ఆ ప్రాంతం మొత్తానికి పూర్వవైభవం తీసుకురావడం అనేది అతి పెద్ద బృహత్కార్యం. ఇలాంటి కార్యాన్ని తలపెట్టినప్పుడు అవాంతరాలు రావడం సహజం. రాజకీయ అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రజలకు మంచి చేస్తున్నానా లేదా, అలాగే తన నిర్ణయం వలన ఎన్ని పేద కుటుంబాలు పూర్తిగా ఛిద్రమవుతాయి అందుకు తన ప్రభుత్వం చూపగలిగిన పరిష్కారం ఏమిటి? ఇలాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. పేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారి ఉపాధులు ఏమాత్రం దెబ్బ తినకుండా వారు అదనపు ఇబ్బందులు పడకుండా తన ఆత్మ సాక్షికి తెలిసేలాగా పరిష్కారాలను చూపగలి గారా లేదా అనేది ముఖ్యం. ఆ విషయంలో రేవంత్ రెడ్డి ఇంకా పూర్తిగా దృష్టి సారించినట్లుగా అనిపించడం లేదు

మరోవైపు, సీఎం మార్పు బూచీనా చూపిస్తే రేవంత్ రెడ్డి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి, ఆయనలో ఒకరకమైన భయాన్ని రేకెత్తించడానికి ప్రతిపక్షాలు తమ శక్తివంచన లేకుండా పనిచేస్తూనే ఉన్నాయి. కేటీఆర్, కిషన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు ఇప్పటికి కొన్ని వందల సార్లు.. రేవంత్ రెడ్డి పదవి త్వరలోనే పోతుందని చెబుతూ వచ్చారు. కానీ వారి అలాంటి మైండ్ గేమ్ కు రేవంత్ ఏ మాత్రం లొంగలేదు. మరింత దూకుడుగా, మరింత ఆత్మవిశ్వాసంతో, మరింత ఘనంగా అడుగులు వేస్తున్నారు. అవినీతి మరకలు తనకు అంటకుండా చూసుకుంటున్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలియడం గొప్ప అనే సిద్ధాంతాన్ని ఆయన కూడా పాటిస్తున్నారు.

# తెలంగాణపై తుఫాన్ ఎఫెక్ట్ .....
# 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

- రాష్ట్రంపై తుఫాన్ ఎఫెక్ట్
- రోజంతా మబ్బులు.. పలుచోట్ల వర్షాలు

ప్రజా స్వేచ్ఛ

హైదరాబాద్ :ఫెయింజల్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణం మారిపోయింది. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోని పలు జిల్లాలను మబ్బులు కమ్మేశాయి.రాష్ట్రంలో పలుచోట్ల ఆదివారం ఉదయం నుంచే చిరుజల్లులు కురిశాయి. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం, హైదరాబాద్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డాయి. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, నాగర్కర్నూల్ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురిశాయి.సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 1.5 సెంటీ మీటర్లు, చిలుకూరులో 1.3, ఖమ్మం జిల్లా వైరాలో 1.3, సూర్యాపేట జిల్లా కీతవారిగూడెంలో 1.2 సెంటీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. ఇటు హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి మబ్బు పట్టి ఉండగా.. సాయంత్రం కొన్ని చోట్ల తేలికపాటి చిరుజల్లులు కురిశాయి. మల్కాజిగిరి, ఉప్పల్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ పరిధిల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. సోమవారం కూడా ఇదే పరిస్థితి ఉంటదని వాతావరణ శాఖ తెలిపింది. జయశంకర్భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొన్నది. ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్లు జారీ చేసింది. తుఫాను కారణంగా రాష్ట్రంలో చలి తగ్గింది. ఆదిలాబాద్లో అత్యల్పంగా 14.6 డిగ్రీల టెంపరేచర్ నమోదైంది. మిగిలిన జిల్లాల్లో 15.9 డిగ్రీల నుంచి 21.4 డిగ్రీల మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

### తీరం దాటిన తుఫాను

ఫెయింజల్ తుఫాను పుదుచ్చేరి సమీపంలో తీరం దాటినట్టు ఐఎండీ ప్రకటించింది. ప్రస్తుతం అది తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని వెల్లడించింది. తుఫాను ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా నెల్లూరు జిల్లాపై తుఫాను ప్రభావం ఎక్కువగా ఉందని అధికారులు చెప్తున్నారు. తుఫాను ప్రభావంతో ప్రకాశం జిల్లా కొత్తపట్నం తీరంలో సముద్రం 20 మీటర్లు ముందుకొచ్చింది. తిరుమల కొండపై వర్షం పడడం.. చలికాలం కావడంతో పొగమంచు దట్టంగా అలముకున్నది. వర్షంతో పాటు అక్కడ చలి తీవ్రత కూడా పెరిగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే రెండో ఘాట్రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి.

**–తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# వైద్య ఆరోగ్య శాఖలో
# 14 వేల నియామకాలు..

## దేశ చరిత్రలోనేరికార్డ్..సీఎంరేవంత్ రెడ్డి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ...హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ లో ఆరోగ్య ఉత్సవాలు ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. వైద్య ఆరోగ్య శాఖ బలోపేతం అయితేనే రాష్ట్రం బాగుంటుందని.. అత్యధికంగా డాక్టర్లను అందించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే వైద్య ఆరోగ్యశాఖలో ఒక ఏడాదిలోనే 14వేల నియామకాలు చేపట్టామని.. దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డ్ అని అన్నారు.75 ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రేంజ్ లో నియామకాలు జరగలేదని అన్నారు సీఎం రేవంత్. శాఖలపై మంత్రులకు పట్టు ఉంటేనే సమర్థవంతంగా పనిచేయగలరని.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఎడ్యుకేషన్ పరంగా ఇంజినీర్ అయినప్పటికీ.. బై నేచర్ ఆయన ఒక డాక్టర్ లాంటివారని అన్నారు. అందుకే ఈ శాఖలోని సమస్యలను త్వరగా గుర్తించి.. పట్టుబట్టి తనతో సంతకాలు చేయించుకున్నారని అన్నారు.ఉద్యమ సమయంలో యువత నినదించింది ఉద్యోగాల కోసమేనని.. సబ్బండ వర్గాలు రోడ్లపైకి వస్తేనే తెలంగాణ వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చెల్లిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేపర్ లీకులు, పరీక్షల వాయిదాలే నడిచాయని అన్నారు. దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 55వేల నియామకాలు చేపట్టిన రాష్ట్రం లేదని అన్నారు. 213 అంబులెన్స్ లను ప్రారంభించామని.. 7వేల 750 మంది నర్సులకు నియామక పత్రాలిచ్చామని అన్నారు.పారామెడికల్ సిబ్బందితో ఈ నియామకం మొదలైందని.. 6 వేల 496 ఖాళీల భర్తీకి ఇప్పటికే పరీక్షలు నిర్వహించామని అన్నారు సీఎం రేవంత్.

**–తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# కుష్టు రహిత సమాజానికి కృషి చేయాలి

## డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్.బి.సాంబశివరావు



వరంగల్ ప్రజా స్వేచ్ఛ

కుష్టు రహిత సమాజ నిర్మాణానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్.బి.సాంబశివరావు అన్నారు.సోమవారం దేశాయిపేటలోని ఎమ్.హెచ్.నగర్ లో జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్.బీ.సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి ఏం. డి.టి.చికిత్సను వాడితే వ్యాధిని దానివల్ల కలిగే అంగవైకాల్యాలను నివారించవచ్చునని తెలిపారు. శరీరం పై తెల్లని ఎర్రని రాగి రంగు మచ్చలు ఆ మచ్చలపై స్పర్శ లేకుండా మొద్దుబారి ఉండడం వల్ల కుష్టి వ్యాధికి భావించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిని సంప్రదించి సరియైన చికిత్స మందులను వాడాలని పేర్కొన్నారు. కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని,అని రోగాల వల్లే ఇది ఒకటే అని పాపాల వల్ల దేవుడు శాపం వల్ల రాదని కుష్టి వ్యాధి లెప్రి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. కుష్టి వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వ సహాయంగా 8000 ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.గాంధీజీ కలలుగన్న కుష్టు రహిత సమాజ స్థాపనలో మనమంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. మోహన్ సింగ్ ,జిల్లా ఫిజియోథెరపిస్టు నరసింహారెడ్డి ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్.టి. భరత్ కుమార్ ,డి.పి.ఎమ్.ఓ అనుపమ ,సూపర్వైజర్ జన్ను కొర్నేలు, ఎం.ఎన్.ఓ. కుమారస్వామి,ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి అయ్యప్ప దేవాలయంలో
# అంగరంగ వైభవంగా పడిపూజ మహోత్సవం





**–ముఖ్య అతిధిగా ఎన్ టి పి సి సధరన్ రీజియన్ ఆర్ ఈ డి శ్రీ కేదార్ రంజన్ పాండు**

గోదావరి ఖని ప్రజా స్వేచ్ఛ

ఆదివారం రోజు ఎన్ టి పి సి పి టి ఎస్, వైకుంఠపురం హరిహర దేవాలయం ప్రాంగణంలోని శ్రీఅయ్యప్ప స్వామి వారి దేవాలయంలో అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో ఐ సి హెచ్ కార్తికేయన్ మరియు వారి బృందం నిర్వహించిన పడి పూజలను ఆలయ పూజారి బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ గారి చేతుల మీదుగా ఘనంగా జరిగాయి అని అఖిలభారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ ఏ బి ఏ పి సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు . కాగా ఈ కార్యక్రమాని ముఖ్య అతిధిగా ఎన్ టి పి సి ఆర్ ఈ డి శ్రీ కేదార్ రంజన్ పాండు, అన్ని విభాగాల జి ఎం లు, హెచ్ ఆర్ ఏ జి ఎం బజయ్ కుమార్ సిగ్దార్ తో పాటు ఏ జి ఎం లు, డి జి ఎం లు, అధికారులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అన్నారు. ఉదయం గణపతి హెూమం, మరియు అయ్యప్ప స్వామికి, అన్ని ఉత్సవ విగ్రహాలకు అభిశేఖం చేసినట్లు తెలిపారు. సాయంత్రం దేవాలయ ప్రాంగనం దీపారదన, కళశపూజ , భక్తి పారావస్యంతో భజన, అయ్యప్ప శరణుగోషతో వైకుంఠపురం ప్రాంగణం మారుమోగింది అని పి టి ఎస్ అయ్యప్ప దేవాలయమునకు పూర్వ వైభవం వచ్చింది అని పలువురు గురుస్వాములు హర్షం వ్యక్తం చేస్తు ఆలయ ఇంచార్జి పొలినేని సంపత్ రావు ని అభినందించారు అని అన్నారు. అనంతరం పడిపూజ, అల్పాహారం, ప్రసాద వితరణ జరిగింది అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యుడు పోలినేని సంపత్ రావు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో , కార్పొరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, హరి హర దేవాలయ కమిటీ చైర్మన్ చెంద్రశేఖర్, సభ్యులు వి. గిరి కుమార్, టి వి ఆర్ చంద్ర, ప్రభాకర్ గురు స్వామి, రాములు గౌడ్ గురు స్వామి, శేషు కుమార్ గురు స్వామి, బజన బృందం సాగి కిషన్ రావు, కేరళ హరి, కృష్ణ,పర్స రామస్వామి గురుస్వామి మరియు అయ్యప్ప కన్నె స్వాములు, గురు స్వాములు మరియు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

## –ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ న్యాయవాది ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్

ఆత్మకూరు, ప్రజా స్వేచ్ఛ

ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లె గ్రామానికి చెందిన గుండాల భయన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఏబిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు 4,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు .గుండాల భయన్న కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసి శ్రీనివాస్,మాదాసి సాంబయ్య,గుండాల మోహన్,మాదాసి సారంగం,గుండాల మల్లస్వామి, మాదాసి సిద్ధార్థ,మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బత్తిని మల్లేష్ గౌడ్ కి
# ఆర్థిక సహాయం అందించిన గౌడ సంఘం నాయకులు



ఆలేరు ప్రజా స్వేచ్ఛ

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బత్తిని మల్లేష్ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఆయన కుటుంబ స్థితిగతులను తెలుసుకున్న గౌడ సంఘం నాయకులు ఆయనని పరామర్శించి 23,000(ఇరవై మూడు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్,మండల గౌడ సంఘం అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్,గడ్డం దశరథ గౌడ్,నాయకులు నాతి రాజు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, రంగ స్వామి గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, నాతి బాలరాజు గౌడ్, చేరుకు విష్ణు గౌడ్, రంగ శేఖర్ గౌడ్,మాద సత్తయ్య గౌడ్, బుసిగంపల శివ నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజనాలు




**కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ**
సుభాష్ నగర్ 130 డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ లో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్తీక వనభోజనం, ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద, మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలచారి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ. శ్రీనివాస్, సూరారం ఎస్సై వెంకటేశం ప్రభృతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బ్రాహ్మణ అభ్యున్నతి, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. గత సంవత్సరం మీ అందరి ఆశీర్వాదంతో తాను అత్యధిక మెజారిటీతో గెలుపొందనని ఈ సందర్భంగా కేపి వివేకానంద గుర్తు చేశారు. బ్రాహ్మణ భవనం కోసం స్థలం కేటాయించి వారికి భవన నిర్మాణానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ బ్రాహ్మణులలో పేదవారు అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. త్వరలోనే విదేశాలకు వెళ్లిన బ్రాహ్మణ విద్యార్థులకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా నిధులు మంజూరు అవ్వడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ. శ్రీనివాస్, సూరారం ఎస్సై వెంకటేశంలు మాట్లాడుతూ కార్తీక మాసంలో




వనభోజనాలు కార్యక్రమం ఫంక్షన్ హాళ్ళలో కాకుండా ఇలాంటి వనాలలో, ప్రకృతి వడిలో చేసుకోవడం, ఇందులో తాము పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ బ్రాహ్మణులు అంటే ఒక కులం కాదని అది ఒక వ్యక్తిత్వం అని పేర్కొంటూ తదనుగుణంగా తమ జీవన విధానం మార్చుకొని తమ పిల్లలకు ఆచార వ్యవహారాలు, విద్యాబుద్దులు నేర్పించడం తో పాటు బ్రాహ్మణులంతా ఐకమత్యంగా ఉంటూ సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. కార్తీక వనభోజనాలు సందర్భంగా వేదపండితులు జనమంచి శశికుమార్, సింహాచలం కార్తీకాచార్యులు, హరి రాఘవేంద్ర, రుద్రావర్జుల సాగర్ శర్మ లో ఆధ్వర్యంలో రుద్రసహిత శివలింగార్చన తో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం నవ్య, సమన్విత, సునీత ల సమక్షంలో చిన్నారులతో నృత్యాలు, పిల్లలకు, పెద్దలకు ఆటపాటలు ఎంతో చక్కగా నిర్వహించారు ఈ ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వాహకులు.. అతిథులను, దాతలు ముక్కామల హనుమంతరాయ శర్మ దంపతులను, సౌరవ్ సింగ్ ఠాగూర్ లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులను, ఆటపాటల్లో పాల్గొన్న వారిని, సంఘ సభ్యులందరినీ బహుమతులతో పాటు కృష్ణ తులసి మొక్కను బహుమతిగా అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, పరశురామశర్మ, గురజాడ రంగారావు, సంఘం సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, గీతా శ్రీధరాచార్యులు, హైమ శివభాస్కర్, , లక్ష్మీ సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయి, భరత్, దుర్గానాగమోహన్, కోటేశ్వరరావు, మహిళా సభ్యులు మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, శ్రావణి, సూర్య సుందరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల సమ్మేళనానికి వేలాదిగా తరలిరండి

**-బోసుపల్లి ప్రతాప్ మాదిగ ఐక్య కార్యాచరణ సమితి ఇబ్రహీంపట్నం కన్వీనర్**

**ప్రజా స్వేచ్ఛ ఇబ్రహీంపట్నం**
ఈ నెల 10 వ తేదీన ఇబ్రహీంపట్నం లో తలపెట్టిన మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చెయ్యాలని కోరుతూ నేటి సాయంత్రం నీలం సంజీవ రెడ్డి కాలనీ (మన్నెగూడ కాలనీ ) లో చెక్క ప్రశాంత్, కంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదిగల సమాయత్త సమావేశం జరిగినది. ఇట్టి సమావేశంలో ఇబ్రహీంపట్నం మాదిగ జేఏసీ కన్వీనర్ పెద్దలు బోసుపల్లి ప్రతాప్ గారు మాట్లాడుతూ అక్కడ సమావేశం అయినా యువకులకును ఉద్దేశించి ఏబీసీడీ వర్గీకరణ గురించి క్లుప్తంగా వివరించి 10వ తేదీన జరిగే సమావేశనికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమిహి వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మందకృష్ణ



మాదిగ గారు ఉస్మానియ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కాసీం గారు పాల్గొనే సభకు మన కాలనీ నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం మాదిగ జేఏసీ నాయకులు బచ్చిగళ్ల రమేష్ కొండ్రు పురుషోత్తం, మేతరి కుమార్, గుడ్ల అర్జున్, మాజి సర్పంచ్ మేతరి అంజయ్య, చెక్క దయానంద్, పెద్దింటి సురేష్,మెతరి శ్రీహరి కాలనీ లోని యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో ముగిసిన ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్

**-యూ డైస్ ప్లస్ లో విద్యార్థుల వివరాలు నిర్లక్ష్యం చేయొద్దు**

**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హెడ్మాస్టర్ల కాన్ఫరెన్స్ జరిగింది. సూరారం లోని విఐపి ఫంక్షన్ హాల్ లోఎనర్జీ టు సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025 అనే అంశంపై పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టర్లకు ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు డైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్, అపార్, ఎన్ ఈ పి సమస్యలపై సమగ్రంగ అధికారులు వివరించారు. ఆన్లైన్ పనులను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. ఎప్పటికప్పుడు అప్డేట్స్ ను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. సమస్య లు ఉంటే వెంటనే సంబంధిత సిబ్బంది ద్రుష్టి కి తీసుకురావాలని కోరారు. స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ, మేడ్చల్ జిల్లా




అకాడమిక్ మనిటరింగ్ అధికారి రవీందర్ రాజు, ఏఎచ్ పి ఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, విస్బిల్టీ అఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్, లు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.పలు అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ యాజమాన్యాలు అప్రమత్తం గా ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చే నూతన ఆన్లైన్ ల అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాష్ట్ర




నాయకులు రాంచంద్రయ్య, చింతల మల్లేష్, హన్మంతా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీ ముఖద్వారాని ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ






**శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ ముఖద్వారంను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పాపమ్మ కాలనీ లో కాలనీ ముఖ ద్వారం ప్రాంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,కాలనీ ముఖద్వారం కాలనీ కి చిరునామాకు సంకేతంగా ఉపయోగపడుతుంది అని,కాలనీ కి గుర్తుగా తోడ్పడుతుంది అని , ప్రజలకు ఉపయోగకరంగా ఉంటది అని , పాపమ్మ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ,కాలనీ,ఆల్విన్ కాలనీ డివిజన్ ను మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి శాయశేక్తుల కృషి చేస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, జిల్లా గణేష్, మరేళ్ల శ్రీనివాస్, కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, నాగరాజు, ఖలీమ్, గణేషన్, కాలనీ వాసులు పాపమ్మ, రాంచందర్, వేలు, రాము, కృష్ణ, త్రినాథ్, వెంకటరావు, మాధవరావు, శ్రీను, కుమార్, నరేందర్, నందు, రామరాజు, జీవన్, రామకృష్ణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనిత రెడ్డి**



**హనుమకొండ ప్రజా స్వేచ్ఛ**
బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.సోమవారం హన్మకొండ లోని ఆనంద నిలయం బాలికల హాస్టల్ పిల్లలకు బాలల హక్కులు-బాల్యవివాహాల నిర్మూలన పై అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అవగాహన కల్పించి పిల్లలచే బాల్యవివాహాలు చేసుకోమని-తమ హక్కులను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని,పిల్లలకు బాల్యవివాహాల వల్ల కలిగే ఇబ్బందుల పట్ల అవగాహన కల్పిస్తే వారే బాల్యవివాహాలను ప్రతిగటస్తారని అన్నారు. బాల్యవివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయని,వారికి ఆర్థిక,ఆరోగ్య,విద్యా సమస్యలు తలెత్తుతాయని అన్నారు.అందుకే ప్రతి గ్రామంలో బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టే బాధ్యత మనందరిదని,అందుకు ప్రతి స్వచ్ఛంద సంస్థ,సామాజిక కార్యకర్తలు,మహిళలు,యువత, గ్రామ పెద్దలు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాల్యవివాహాలపై అవగాహన పెంపొందించి,ఈ ఘోరాన్ని సమూలంగా తొలగించాలని కోరారు.అనంతరం పిల్లలకు స్వీట్లు,స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి,సరిత,సిబ్బంది,పిల్లలు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన తర్వాత సమాజ సేవలో వుండాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**ప్రజా స్వేచ్ఛ ఖమ్మం :**
తమ విధుల నుండి పదవి విరమణ పొందిన అనంతరం ప్రతి ఒక్కరూ సమాజ సేవలో గడపాలని డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచలోని ఎన్ఎండిఎస్ ఉద్యోగి, 3 వార్డు గాంధీనగర్ నివాసి,ఐఎన్టీయూసీ నాయకులు బానోత్ బాలూనాయక్ పదవి విరమణ సందర్భంగా కొత్వాల ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సమాజసేవ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నిత్యం ప్రజలకు చేరువలో వుంటూ,ప్రజాసేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కోనేరు సత్యనారాయణ, ఐ ఎన్ టి యు సి నాయకులు ఎస్ ఏ.జలీల్, మజీద్, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, నూకల రంగారావు, బాలినేని నాగేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, చిన్న పండు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..
### 80వేల మార్క్‌ని దాటిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఇటీవల వరుస నష్టాలతో ఒడిదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు సోమవారం లాభాల బాటలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు పెరిగిన కొనుగోళ్లతో.. సెన్సెక్స్ ప్రారంభంలోనే 500 పాయింట్లకుపైగా పెరిగింది. ముఖ్యంగా చివర సెషన్‌లో మార్కెట్లలో కొనుగోళ్లు కనిపించడంతో సెన్సెక్స్ 80వేల పాయింట్ల మార్క్‌ను దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 79,743.87 పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 79,308.95 పాయిం కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,337.82 పాయింట్లకు పెరిగింది. చివరకు 445.29 పాయింట్ల నష్టంతో 80,248.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 142.90



పాయింట్ల లాభంతో 24,274 వద్ద ముగిసింది. నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, అపోలో హాస్పిటల్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ అత్యధికంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, ఎన్‌టీపీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్‌అండ్‌టీ నష్టపోయాయి. రియాల్టీ, ఫార్మా, మెటల్, ఆటో, మీడియా ఒకశాతం శాతం వృద్ధితో లాభాల్లో ముగిశాయి. బీబీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం శాతం చొప్పున పెరిగాయి.

## స్వల్పంగా తగ్గిన బంగారం..
## అదే బాటలో వెండి.. కారణమిదేనా..?!



ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెండిండ్ల సీజన్ కొనసాగుతున్నది. అయినా, బంగారం, వెండి ధరల్లో అనిశ్చితి కొనసాగుతున్నది. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం ధర (24 క్యారట్స్) రూ.200 పతనమై రూ.79,100లకు చేరుకున్నది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.78,800 పలికింది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,400 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం పది గ్రాములు ధర రూ.79 వేల వద్ద ముగిసింది. ఇక సోమవారం కిలో వెండి ధర రూ.2,200 తగ్గి రూ.90 వేల వద్ద నిలిచింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.92,200 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం ధర రూ.478 పతనమై రూ.75,896లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.574 పడిపోయి 88,307లకు చేరుకున్నది. అంతర్గత ట్రేడింగ్ లో కిలో వెండి ధర రూ.1,081 పడిపోయి రూ.87,800లకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం 23.50 డాలర్లు పతనమై 2,657.50 డాలర్లకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఇంట్రాడే ట్రేడింగ్ లో పుత్తడి ఔన్స్ ధర 2621 డాలర్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు ఔన్స్ వెండి ధర 1.36 శాతం తగ్గి, 30.69 డాలర్లు పలికింది.

## రుణ భారం తగ్గేదెలా?

రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభించింది. దీంతో రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లు ఇప్పట్లో తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ఫలితంగా బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నవారికి ఉపశమనం కలగడం కలగానే మారిపోతున్నది. ముఖ్యంగా గృహ రుణగ్రహీతలపై భారం తడిసి మోపెడవుతున్నదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. అయితే బ్యాంకింగ్ రంగ నిపుణులు ఈ రుణ భారం తగ్గించుకోవడానికి కొన్ని మార్గాలను సూచిస్తున్నారు.



**ఇదీ సంగతి..**

గృహ రుణం వంటి దీర్ఘకాల లోన్లను తీసుకున్నవారికి అధిక వడ్డీరేట్లు శరాఘాతమే అవుతాయి. అయితే రుణ కాలపరిమితిని వీలైనంత తగ్గించుకుంటే వడ్డీ భారం కూడా తక్కువగా పడుతుందని ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. చక్రవడ్డీ నుంచి ఉపశమనం లభిస్తుండటమే ఇందుకు కారణం. ఉదాహరణకు పదేండ్ల కాలవ్యవధితో రూ.50 లక్షల రుణాన్ని 9 శాతం వార్షిక వడ్డీరేటుకు తీసుకున్నట్టైతే రూ.26 లక్షలు అదనంగా చెల్లించాల్సి వస్తున్నది. కానీ ఇదే రుణాన్ని 15 ఏండ్ల కాలవ్యవధితో తీసుకుంటే వడ్డీ భారం రూ.41 లక్షలకు, 20 ఏండ్లకైతే రూ.58 లక్షలకు పెరుగుతున్నది. కాబట్టి వీలున్నప్పుడల్లా కొద్దికొద్దిగా అసలు రుణాన్ని తీర్చుతూపోతే టెన్యూర్‌ను తగ్గించుకోవచ్చు. ఈఎంఐలను మాత్రం తగ్గించుకోకూడదని గుర్తుంచుకోవాలి. ఈఎంఐ తగ్గితే భారం అంతే ఉంటుంది. అలాగే పెరిగే మీ ఆదాయాన్నిబట్టి ఏటా మీ ఈఎంఐలను పెంచుకుంటూపోయినా రుణ భారం తగ్గుతుందని సూచిస్తున్నారు. ఈఎంఐని ఏటా 5 శాతం పెంచుకుంటూపోయినా 20 ఏండ్ల కాలవ్యవధితో ఉన్న గృహ రుణం 18 ఏండ్లకు తగ్గించుకోవచ్చని చెప్తున్నారు. ఈఎంఐ 10 శాతం పెంచుకుంటే 9 శాతం వార్షిక వడ్డీరేటుతో ఉన్న రూ.50 లక్షల రుణం కాలవ్యవధి 10 ఏండ్లకు తగ్గుతుంది.

## భారత టెస్టు జట్టు భవిష్యత్తు సారథి బుమ్రా

### –ఛెతేశ్వర్ పుజారా కితాబు

భారత టెస్టు జట్టు భవిష్యత్తు సారథి స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అని సీనియర్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా అన్నాడు. సుదీర్ఘ కాలం భారత జట్టును బుమ్రా నడిపిస్తాడని తెలిపాడు. బుమ్రా జట్టు మనిషి అని, తన ప్రదర్శన గురించి కాకుండా జట్టు లాభం గురించి ఆలోచిస్తాడని పేర్కొన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టుకు వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ దూరమవ్వడంతో, టీమిండియాను బుమ్రా గొప్పగా నడిపించిన విషయం తెలిసిందే. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన అనంతరం తీవ్ర ఒత్తిడిలో బరిలోకి దిగిన భారత్‌ను బుమ్రా నడిపించిన తీరుపై ప్రశంసలు వచ్చాయి. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై టీమిండియా 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటింది. "బుమ్రా సుదీర్ఘ కాలం భారత కెప్టెన్‌గా ఉంటాడనడంలో ఎలాంటి సందేహం లేదు. సొంతగడ్డపై కఠిన సిరీస్ (న్యూజిలాండ్)ను ఎదుర్కొన్న అనంతరం, ఆస్ట్రేలియాలో తొలి టెస్టు



ఆడిన విధానం అసాధారణం. బుమ్రాకు జట్టును నడిపించే సామర్థ్యం ఉంది. అతను టీమ్ మ్యాన్. అతన్ని చూడిండి.. తన గురించి మాత్రమే ఎప్పుడు మాట్లడడు. జట్టు గురించి, ఇతర ఆటగాళ్ల గురించే మాట్లాడతాడు" "కొన్ని సందర్భాల్లో ఆటగాళ్లకు సలహాలు అవసరం ఉండవు. దానిని బుమ్రా అంగీకరిస్తాడు. ఇక అనుభవజ్ఞులు ఉన్నప్పుడు అతను మౌనంగా ఉంటాడు. అతను మంచి కెప్టెన్ అనడానికి ఇదే సంకేతం. అతను కిందిస్థాయి నుంచి పైకి వచ్చాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లతో సరదాగా ఉంటాడు. సాయం చేయడానికి ఆతృతగా ఉంటాడు. అతను ఎంతో మంచి వ్యక్తి. క్రికెట్ అవతల కూడా అతని వ్యక్తిత్వం వినయంగానే ఉంటుంది" అని పుజారా పేర్కొన్నాడు. కాగా, బుమ్రా నుంచి రోహిత్ టీమిండియా సారథి బాధ్యతలు తిరిగి అందుకున్నాడు. అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రెండో టెస్టు నుంచి జట్టును నడిపించనున్నాడు. అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి రెండో టెస్టు జరగనుంది. ఈ డే/నైట్ మ్యాచ్ భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుంది.

## కిందపడి మరీ సిక్సర్ బాదిన పూరన్

టీ20ల్లో అత్యంత ప్రమాదకర బ్యాటర్లలో వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ ఒకరు. ఈ ఎడమ చేతి వాటం బ్యాటర్‌కు సునాయాసంగా సిక్సర్లు సాధించే సామర్థ్యం సొంతం. ఇప్పటికే యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పలు రికార్డులు బ్రేక్ చేశాడు. అయితే అబుదాబి టీ10 లీగ్‌లో ఓ బంతిని పూరన్ వినూత్నంగా స్టాండ్స్‌కు తరలించాడు. తన శైలికి విరుద్ధంగా టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ తరహాలో స్కూప్ షాట్‌తో సిక్సర్ బాదాడు. అబుదాబి లీగ్‌లో దక్కన్ గ్లాడియేటర్స్ తరఫున ఆడుతున్న పూరన్.. మోరిస్విల్లే సాంప్ ఆర్మీతో జరిగిన క్వాలిఫయిర్–1లో 33 బంతుల్లో 72 పరుగులు



సాధించి జట్టుకు విజయాన్ని అందించాడు. 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. అయితే అవుట్‌సైట్ ఆఫ్ స్టంప్ మీదుగా మహ్మద్ జహీద్ వేసిన ఫుల్ టాస్‌ను పూరన్ కిందపడి మరీ ఫైన్ లెగ్ మీదుగా సిక్సర్ బాదడం విశేషం. పంత్ కూడా కింద పడుతూ బంతిని బౌండరీలకు తరలిస్తుంటాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగన తొలి టెస్టులోనూ పంత్ ఇదే తరహాలో సిక్సర్ బాదాడు. ప్యాట్ కమిన్స్ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ వైపుగా వేసిన బంతిని పంత్.. డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ మీదుగా స్కూప్ షాట్‌తో సిక్సర్ సాధించాడు. ఈ క్రమంలో అదుపుతప్పి కిందపడ్డాడు. కాగా, ఈ ఇద్దరు హిట్టర్లు ఐపీఎల్‌లో ఒకే జట్టుకు ఆడనుండటం విశేషం. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున బరిలోకి దిగనున్నారు. పంత్ కోసం లక్నో ఫ్రాంఛైజీ రూ.27 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యంత గరిష్ట ధర పలికిన ప్లేయర్‌గా పంత్ నిలిచాడు. మరోవైపు పూరన్ కోసం రూ.21 కోట్లు వెచ్చించి లక్నో రిటైన్ చేసుకుంది.

# స్పోర్ట్స్

## షమీకి బీసీసీఐ కండీషన్స్!



ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో ఆడాలని ఉవ్విలూరుతున్న భారత పేసర్ మహ్మద్ షమీకి బీసీసీఐ బిగ్ షాక్ ఇచ్చింది. ఇటీవలే గాయం నుంచి కోలుకున్న షమీ.. రెండో టెస్టు నాటికి ఆసీస్‌లో అడుగుపెట్టబోతున్నాడంటూ వార్తలొచ్చాయి. అయితే దీనిపై తాజాగా స్పందించిన బీసీసీఐ ఇప్పుడే షమీని ఆసీస్ పంపించట్లేదని తెలిపింది. కానీ షమీ వెళ్లేందుకు సిద్ధంగా ఉంటే.. తాము పెట్టిన రెండు కండీషన్లను పూర్తి చేస్తేనే పంపిస్తామని, ఇందుకు డెడ్‌లైన్ కూడా పెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు 'షమీని వైద్య బృందం పరిశీలిస్తోంది. అతను బౌలింగ్ తీరును గమనిస్తోంది. రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ ట్రోఫీ మ్యాచుల్లో షమీ బౌలింగ్‌పై ఫోకస్ చేశాం. మెడికల్ టీమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తేనే షమీ ఫ్లైట్ ఎక్కే ఛాన్స్ ఉంది. టీ20ల్లో 4 ఓవర్ల ఆధారంగా అతడి ఫిట్‌నెస్‌పై నిర్ణయం తీసుకోలేం' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఇక షమీని జట్టులోకి డైరెక్ట్ గా తీసుకోవాలంటే రెండు టెస్టులు పాస్ కావాలి. డిసెంబర్ రెండో వారంలోపే పూర్తి చేయాలి. డిసెంబర్ 14 వరకు బరువు తగ్గాలి. పూర్తి ఫిట్‌నెస్ సాధించాలి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ దగ్గరలో ఉన్నందున అతనిపై ఒత్తిడి పడకుండా చూడాలని భావిస్తున్నామని తెలిపారు. ఇక రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో షమీ మెరుగైన ప్రదర్శన చేశాడు.



## నేనేం ఐటమ్ గర్ల్‌ను కాదు.. : తమన్నా

రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.



## అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే శ్రీలీల సందడి


టాలీవుడ్ హీరో బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న పాపులర్ టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. సీజన్ 4లో ప్రతీ ఎపిసోడ్‌కు ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ వెళ్తున్నాడు. ఇప్పటివకే పలువురు సెలబ్రిటీలు సందడి చేయగా.. తాజాగా శ్రీలీల, నవీన్ పొలిశెట్టితో కొత్త ఎపిసోడ్ చేసింది బాలకృష్ణ టీం. ఎపిసోడ్ 6 ప్రోమోను విడుదల చేశారు. మీరు ఎమ్మెల్యే..నేను ఎమ్మెల్యే.. మీరు మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.. నేను మెంబర్ ఆఫ్ లాస్ట్ బెంచ్ అసోసియేషన్.. అంటూ ఫన్ టైమింగ్ కామెడీతో షురూ అయింది ప్రోమో. రియల్ లైఫ్‌లో చిట్టీ దొరికిందా..? అని నవీన్ పొలిశెట్టి అడిగాడు బాలకృష్ణ. డేట్‌కు వెళ్దామన్నామనుకో ఏ యాక్టర్‌ను తీసుకొని వెళ్తామని అడిగితే.. మనం ఇప్పటికే డేట్‌లో ఉన్నామంటున్నాడు నవీన్ పొలిశెట్టి. బాలయ్యతో శ్రీలీల, నవీన్ పొలిశెట్టి సరదా చిట్‌చాట్, ఆటపాటతో సాగుతున్న సీజన్ 4 ఎపిసోడ్ 6 ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ఫుల్ ఎపిసోడ్ డిసెంబర్ 6న విడుదల కానుంది. ఇప్పటికే ఈ షోలో ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు, మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, కోలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ సందడి చేశారని తెలిసిందే.

## చాలా బాధగా ఉంది..

### -మిస్ యూ.. హీరోయిన్ ఆషికా రంగనాథ్ కామెంట్స్..

ఆషికా రంగనాథ్.. కన్నడలో క్రేజీ బాయ్ అనే సినిమా ద్వారా కథానాయికగా పరిచయమైంది. ఆ తర్వాత తన మాతృభాషలోనే ఎన్నో ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కళ్యాణ్ రామ్ సరసన డేవిల్ అనే చిత్రంలో నటించింది. కానీ ఈ మూవీ అంతగా మెప్పించలేదు. దీంతో ఆషికాకు సరైన గుర్తింపు రాలేదు. కానీ ఆ తర్వాత నాగార్జున జోడిగా నా సామిరంగా సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. దీంతో తెలుగులో ఆషికాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత తమిళంలో యంగ్ హీరో అధర్వకు జంటగా పట్టత్తు అరసన్ చిత్రంలో నటిస్తుంది. అలాగే సిద్ధార్థ్ జోడిగా మిస్ యూ సినిమాలో నటిస్తుంది. మిస్ యూ సినిమా నవంబర్ 29న విడుదల కావాల్సి ఉంది. కానీ తమిళనాడులో తుఫాన్ అనుకూల పరిస్థితులు కారణంగా చిత్రవిడుదలను వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా వాయిదా పై స్పందించిన ఆషికా.. మిస్ యూ చిత్రం వాయిదా పడడం ఎంతో బాధ కలిగించింది. అంతా బాగానే జరుగుతుందని నమ్ముతున్నాను. ఇంతకుముందు నిర్ణయించిన విడుదల తేదీ కంటే ఇంకా మంచి తేదీ వస్తుంది అని అన్నారు.





## 8 ఏండ్ల తరువాత ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం. దాదాపు 8 ఏండ్ల గ్యాప్ తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు ఉపేంద్ర. మనోహరన్- శ్రీకాంత్ కేపి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్రకు జోడీగా రీష్మా నానయ్య నటిస్తుంది. కాంతర ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చుతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి వార్నర్ పేరిటా టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. అనే ఫిక్షనల్ వరల్డ్‌లో ఈ సినిమా స్టోరీ ఉండనున్నట్లు తెలుస్తుంది. గ్లోబల్ వార్మింగ్, ఏఐ, కరోనా, ఆర్థిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధాలతో ముగిసిన అనంతరం 2040లో భూమి ఎలా ఉండబోతుంది.. ప్రజలు ఎలా జీవిస్తున్నారు. భూమిని కాపిటలిస్ట్‌లు లాక్కోని ఎలా నాశనం చేశారు అనేది ఈ సినిమాలో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ వరల్డ్‌లో ఉపేంద్ర పవర్‌ఫుల్ రోల్‌గా కనిపించబోతున్నాడు. మరోవైపు ఈ సినిమాను డిసెంబర్ 20 న తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

## హెబ్బా వయ్యారాలు మామూలుగా లేవుగా..

### కుర్రాళ్ళ గుండెలు భద్రం

అందాల భామ హెబ్బా పటేల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ అమ్మడి అందానికి ఫిదా కానీ కుర్రాడు ఉండడు. కుమారి 21 ఎఫ్ సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది అందాల భామ హెబ్బా పటేల్.అంతకు ముందు అలా ఎలా అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఇక కుమారి 21 ఎఫ్ సినిమా ఈ ముద్దుగుమ్మ క్రేజ్ ను డబుల్ చేసింది. సుకుమార్ రైటింగ్స్ పై తెరకెక్కిన ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ అమ్మడు. ఈ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది ఈ వయ్యారి.కుమారి 21 ఎఫ్ సినిమా తర్వాత చాలా మంది కుర్రాళ్ళు హెబ్బా పటేల్ కోసం గూగుల్ ను గాలించారు. అంతలా క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ సినిమా తర్వాత వరుసగా ఆఫర్స్ క్యూ కట్టాయి ఈ చిన్నదానికి. కానీ హీరోయిన్ గా అంతగా సక్సెస్ కాలేకపోయింది. రామ్ హీరోగా నటించిన రెడ్ అనే సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి మెప్పించింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాతో ఎక్కువగా అభిమానులతో టచ్ లో ఉంటుంది. ఈ క్రమంలోనే కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ వయ్యారి.సోషల్ మీడియాలో హెబ్బా చేసే రచ్చ అంతా ఇంత కాదు. ఈ బ్యూటీ తన గ్లామర్ తో కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చుతోంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ వయ్యారి భామ.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492